ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16

శనివారం 3 మార్చి 2018

ఆంధ్రజ్యోతి Sat, 03 March 2018
epaper.andhrajyothy.com//c/26712265


## జేఎన్టీయూకే, యూసీఈకేల్లో

# ఇవి కోర్సులు




**జేఎన్టీయూకే, మార్చి 2:** కాకినాడ జేఎన్టీయూకు 8 జిల్లాల్లో అనుబంధంగా 259 కళాశాలలుండగా వాటిలో 221 ఇంజనీరింగ్ కళాశాలలు, 34 ఫార్మసీ కళాశాలలు, 4 ఆర్కిటెక్చర్ కళాశాలలున్నాయి. 17 ఇంజనీరింగ్ విభాగాల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, 65 విభాగాల్లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు 8 విభాగాల్లో ఎంఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహిస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ(ఎస్‌పీహెచ్), స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ(ఎస్ఎఫ్‌టీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్స్ రీసర్చ్(హెచ్ఎస్ఆర్) వంటి కొన్నివిభాగాల ద్వారా జేఎన్టీయూకేలో పలు కోర్సులను నిర్వహిస్తున్నారు.

### ● యూసీఈకేలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) కళాశాలలో బీటెక్‌లో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్ ఐఐఎండీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

### ● పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు

ఎంటెక్‌లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, మెషీన్ డిజైన్, క్యాడ్, క్యామ్ పవర్‌సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ పవర్‌సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఇనుస్ట్రుమెంటేషన్ కంట్రోల్ సిస్టమ్స్, కంప్యూటర్స్ కంమ్యూనికేషన్స్, కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్, ఐటీ, ఎంఎస్ఐటీ, ఎంసీఏ కోర్సులను నిర్వహిస్తున్నారు.



### నూతనంగా బీటెక్‌లో నాలుగు కోర్సులు

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 2017 -18 విద్యా సంవత్సరంలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్‌లో హైడ్రాలిక్స్ వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మెకానికల్‌లో థర్మల్ ఇంజనీరింగ్, ఈసీఈలో ఎంబెడడ్ సిస్టమ్స్ వీఎల్ఎస్ఐ, కమ్యూనికేషన్స్ సిగ్నల్ ప్రాసెసింగ్ కోర్సులను నూతనంగా ప్రవేశపెట్టాం. ఈ ఏడాది కూడా మరిన్ని కొత్తకోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తున్నాం.

**-యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు**


ఆంధ్రజ్యోతి Sat, 03 March 2018
epaper.andhrajyothy.com//c/26712350